మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :59 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 25-07-2024 పేజీలు :4 వెల : 2రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050



## తెలంగాణపై కేంద్రం వివక్ష...

# నీతి ఆయోగ్ బహిష్కరిస్తున్నాం...

**నమస్తే హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన సుదీర్ఘ ప్రసంగంలో కనీసం తెలంగాణ ఊసెత్తలేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ పట్ల కేంద్రం వైఖరిని నిరసిస్తూ ఇవాళ అసెంబ్లీలో తీర్మానం చేశారు. 'కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై పెట్టిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది. అంతేగాక రాష్ట్రంపై కేంద్రం వైఖరిని నిరసిస్తూ ఈ నెల 27 జరగనున్న నీతి ఆయోగ్ సమావేశాన్ని కూడా బహిష్కరించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ హక్కులకు భంగం కలిగించిందని, నిధుల కేటాయింపులో రాష్ట్రానికి అన్యాయం చేసిందని ఆయన మండిపడ్డారు. కాగా ఈ నెల 27న ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో ఢిల్లీలో నీతి ఆయోగ్ సమావేశం జరగనుంది.

## 'ప్రధానిని కలుద్దాం రండి'..

# బీఆర్ఎస్‌కు మంత్రి భట్టి విక్రమార్క సవాల్..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రాజెక్టులపై మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టు కట్టింది బీఆర్ఎస్ కాదని గుర్తుచేశారు. బీఆర్ఎస్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గోదావరి ఏడు మండలాల విలీనంపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ఏడు మండలాల విలీనంపై ఎలాంటి చర్చ జరగకుండానే రాష్ట్ర విభజన బిల్లు పాసైందన్నారు. లక్షలాది ఎకరాలు నీట మునగడానికి కారణం బీఆర్ఎస్ పార్టీయే అని విమర్శించారు. ఈ సందర్భంగానే సింగరేణి గనులపై కూడా స్పందించారు. సింగరేణి కోల్ బ్లాక్స్ వేలంపాటకు పెట్టడానికి కారణం బీఆర్ఎస్ పార్టీయే అన్నారు. వేలంపాటలో తాను పాల్గొన్నానని, రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని చెప్పినట్లు ఈ సందర్భంగా వివరించారు. గతంలో ప్రాజెక్టుల పేరుతో 8వేల కోట్లు ఖర్చు చేసి ఖమ్మంలో ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వలేదని విమర్శించారు. గతపరిపాలనా వైఫల్యాలను ప్రశ్నిస్తే సీఎం, మంత్రివర్గం చచ్చేదాకా ధర్నా చేయండి అనడం సరైనది కాదన్నారు. మంచి వాతారణంలో ప్రతిపక్ష పాత్ర పోషించాలని సూచించారు. రాష్ట్రప్రయోజనాల కోసం కలిసి రండని కోరారు. విలువైన సూచనలు, సలహాలు ఇవ్వండని ఆహ్వానించారు. తెలంగాణ సుభిక్షంగా ఉండటమే తమందరి లక్ష్యం కావాలన్నారు. రాజకీయ ప్రయోజనాలు పక్కనబెట్టి కలిసి రండన్నారు. రాష్ట్రకు రావల్సిన నిధుల వాటా కోసం అందరం కలిసి ప్రధానిని కలుద్దాం రండని పిలుపునిచ్చారు. 2లో

## అర్హత ఉన్నా జీరో కరెంట్ బిల్లు

# రావట్లేదా..?



**నమస్తే హైదరాబాద్ :** ఇచ్చిన హామీలను అమలు చేస్తూ.. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ముందుకు సాగుతున్న విషయం తెలిసిందే. రేవంత్ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాల్లో గృహజ్యోతి స్కీమ్ కూడా ఒకటి. ఈ పథకం కింద 200 యూనిట్ల లోపు వాడుకునే గృహ విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా కరెంటు అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే అన్ని అర్హతలు ఉన్నా.. తమకు లబ్ధి చేకూరడం లేదని ఇటీవల ఫిర్యాదులు వస్తున్నాయి. వారికి ఉప ముఖ్యమంత్రి భట్టి అసెంబ్లీ వేదికగా గుడ్ న్యూస్ చెప్పారు. 200 యూనిట్లలోపు విద్యుత్‌ను ఏ కుటుంబం వాడుకున్నా.. వారికి జీరో బిల్లులు ఇస్తామని స్పష్టం చేశారు. అర్హత ఉన్నవారు గతంలో అప్లై చేసుకోకపోతే గ్రామీణ ప్రాంత ప్రజలు.. సమీప మండల కార్యాలయాల్లో, పట్టణాల్లో ఉన్నవాళ్లు డివిజన్ ఆఫీసుల్లో ఎప్పుడైనా దరఖాస్తు పెట్టుకోవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. గృహజ్యోతి పథకం లబ్ధిదారులను గవర్నమెంట్ సెలెక్ట్ చేయలేదని.. గ్రామ సభలు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించామని భట్టి గుర్తు చేశారు. అలా వచ్చిన దరఖాస్తులను.. పూర్తి స్థాయిలో విశ్లేషణ చేసి.. అర్హత ఉన్న వారందరికీ జీరో విద్యుత్ బిల్లులు అందిస్తున్నామని భట్టి స్పష్టం చేశారు. గృహజ్యోతి స్కీమ్ ద్వారా ఇప్పటి వరకు 46 లక్షల 19 వేల 236 కుటుంబాలను 2లో

## అసెంబ్లీ సమావేశాలు మరో రెండు రోజులు

# పొడగింపు



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ : రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలను మరో రెండు రోజులు పొడగించాలని నిర్ణయించారు. బీఏసీ సమావేశంలో ఈనెల 31 వరకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినా%ఔ% ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ తీవ్రమైన ఒత్తిడితో మరో రెండు రోజుల పాటు సభను నిర్వహించాలని నిర్ణయానికి వచ్చినట్లుగా సమాచారం. ఆగస్టు 1, 2 తేదీల్లో కూడా సభను నిర్వహించాలని నిర్ణయించారు. 2లో

# బర్త్ డే సందర్భంగా మానవత్వం చాటుకున్న కేటీఆర్..



**నమస్తే హైదరాబాద్ :** జన్మదినాన్ని పురస్కరించుకొని ఏటా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా కేటీఆర్ మరోసారి మానవీయ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈసారి తన జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న నేత కార్మికుల కుటుంబాలకు అండగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. ఆత్మహత్య చేసుకున్న నేత కార్మికుల కుటుంబాలు, వారి పిల్లల విద్యా, భవిష్యత్ అవసరాల కోసం ఆర్థిక సహాయం చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా తన బర్త్ డే సందర్భంగా హైదరాబాద్ విద్యార్థుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ తన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్టేట్ హెూం?లో ఉన్న 100 మంది విద్యార్థినిలకు ల్యాప్?టాప్??లను అందజేశారు. విద్యార్థినుల ఉన్నత విద్యకు ల్యాప్?టాప్?లు ఉపయోగపడతాయన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. 2020 లో కరోనా సమయంలో కేటీఆర్ తన బర్త్ డే వేడుకలను ఇతరులకు సాయం చేసే విధంగా జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు. అప్పుడే గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తనతో పాటు తన శ్రేయోభిలాషులు, అభిమానులు, పార్టీ నేతలు, కార్యకర్తలను కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇలా ఏటా కేటీఆర్ బర్త్ డే సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా సేవ చేస్తున్నారు. గత ఐదేళ్లలో పలు అంబులెన్స్?లతో 6,000 మంది విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా టాబ్లెట్ పరికరాలను అందజేశారు. 1400 మంది దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటర్లను అందించినట్లు కేటీఆర్ తెలిపారు. గత ఏడాది తన 2లో

## 'గోరటి'కి దాశరథి ప్రజా సాహిత్య పురస్కారం..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ సిటీ: ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న దాశరథి ప్రజాసాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నగేశ్ భీమపాక ఈ పురస్కారాన్ని అందజేసి శాలువ, జ్ఞాపికతో ఆయనను సత్కరించారు. చింతలకుంటలోని వాసవీ శ్రీనిలయం వేదికగా 'మాభూమి సాహితీ సాంస్కృతిక వేదిక' ఆధ్వర్యంలో దాశరథి శత జయంత్యుత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ నగేశ్ మాట్లాడుతూ.. దాశరథి అన్నట్టు గాయపడిన ఆ కవి గుండెల్లో రాయబడని కావ్యాలన్నీ గోరటి వెంకన్న రాయాలని ఆకాంక్షించారు. దాశరథి, వెంకన్న.. ఇద్దరూ పీడితుల పక్షాన నిలిచిన కవులంటూ వారిని ప్రజా కవులుగా అభివర్ణించారు. 2లో

## కేసీఆర్ ఎక్కడ దాక్కున్నారు..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం సాగింది. కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరగడంపై జరిగని చర్చలో భాగంగా రేవంత్, కేటీఆర్ ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సభలో ఉండి సహచర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో మాట్లాడించడంపై కేటీఆర్ విమర్శించగా.. రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని.. ప్రభుత్వం చాలా స్పష్టతతో ఉ 2లో

## అర్హత ఉన్నా జీరో కరెంట్ బిల్లు రావట్లేదా..?

అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రకారం గృహజ్యోతి అమలుకోసం రూ.2,418 కోట్లను కేటాయించామని వెల్లడించారు. గృహజ్యోతి జీరో బిల్లులకు సంబంధించి డిస్కమ్‌లకు నెలనెలా ఆ మొత్తాన్ని క్రమం తప్పకుండా గవర్నమెంట్ చెల్లిస్తోందని భట్టి తెలిపారు. ఇక దరఖాస్తు చేసుకొని అర్హత ఉన్నా.. గృహజ్యోతి స్కీమ్ అందనివారు ప్రజాపాలన సేవా కేంద్రాల్లో వివరాలను సవరించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇళ్లు మారినవారు, కరెంట్ మీటర్ యూనిక్ సర్వీస్ నంబర్ లింక్ చేయకపోవడం, దరఖాస్తుల్లో తప్పులు దొర్లడం తదితర కారణాల వల్ల ప్రయోజనాలు పొందలేనివారు వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని చెబుతున్నారు.

## 'ప్రధానిని కలుద్దాం రండి'..

బీజేపీపై కూడా కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల గురించి ఏమైనా మాట్లాడతారేమో అనుకుంటే ఏవేవో అంశాలను లేవనెత్తుతున్నారని చెప్పారు. పక్కరాష్ట్రం వాళ్లకు నిధుల ఇస్తే మీకేంటి బాధ అంటున్నారన్నారు. దీనిపై స్పందించిన భట్టి విక్రమార్క.. తమకు ఎలాంటి బాధ లేదన్నారు. అందరితోపాటూ తమను కూడా చూడండని కోరారు. అందరికీ సమానంగా నిధులు మంజూరు చేయమని అడుగుతున్నట్లు స్పష్టం చేశారు.

## బర్త్ డే సందర్భంగా మానవత్వం చాటుకున్న కేటీఆర్..

జన్మదినం సందర్భంగానే స్టేట్ హోమ్ విద్యార్థులకు ల్యాప్?టాప్?లు ఇవ్వాలని నిర్ణయించుకున్నానని కానీ ఎన్నికల వలన అది సాధ్యం కాలేదని అన్నారు. గతేడాది ఇచ్చిన హామీ ఈ ఏడాది నెరవేర్చినట్లు కేటీఆర్ చెప్పారు. ఐదేళ్లు తాను చేస్తున్న ఈ కార్యక్రమం ఎంతో సంతృప్తినిస్తుందని కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. జీవితంలో మనసుకి సంతృప్తినిచ్చే ఇలాంటి కార్యక్రమాలు చేసినప్పుడే తనకు ఎక్కువ సంతోషం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్?తో పాటు ఆయన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షు, కూతురు రియాన్షి పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలు మరో రెండు రోజులు పొడగింపు

రైతు భరోసా, రుణమాఫీ, స్కిల్ యూనివర్సిటీ, ఎడ్యుకేషన్ కమిషన్, వ్యవసాయ కమిషన్ తదితర వాటికి సభ ఆమోదం తెలపాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సభను మరో రెండు రోజులు పొడిగించినట్లుగా తెలిసింది. అసెంబ్లీతో పాటుగా శాసనమండలి కూడా ఆ రెండు రోజుల పాటు కొనసాగనున్నట్లు సమాచారం.

## 'గోరటి'కి దాశరథి ప్రజా సాహిత్య పురస్కారం..

ఈ పురస్కారాన్ని అందుకోవడం తనకు ఆనందంగా ఉందని గోరటి వెంకన్న అన్నారు.తెలంగాణ లో ఎంతోమంది గొప్ప కవులు, రచయితలు, కళాకారులకు పుట్టారని, వారంతా తన పాటకు స్ఫూర్తి అని వెల్లడించారు. 'సంతా... మా ఊరి సంత...' పాట ఆలపించి సభను గోరటి వెంకన్న ఉర్రూతలూగించారు. ఈ పురస్కారాన్ని ప్రతి ఏటా అందిస్తామని కార్యక్రమ నిర్వాహకుడు గొర్రెపాటి నరసింహ ప్రసాద్ చెప్పారు. కార్యక్రమానికి హాజరైన హైదరాబాద్ జిల్లా అదనపు న్యాయమూర్తులు కె. మురళీమోహన్, ఎం వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు తాడి ప్రకాష్, రచయిత కూనపరాజు కుమార్ తదితరులు మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో దాశరథి స్థానం ప్రత్యేకమైనదంటూ కొనియాడారు. ప్రజాక్షేత్రంలో నిలిచి సాహిత్య సృజన చేసిన ఘనత ఆయన సొంతమని శ్లాఘించారు. గోరటి వెంకన్న సాహిత్య కృషిని అభినందిస్తూ మాట్లాడారు.

## కేసీఆర్ ఎక్కడ దాక్కున్నారు..

ందని.. బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చకు అనుమతించాలని కోరామని.. సభకు లేట్‌గా వచ్చిన సభ్యుడు అసలు విషయం తెలుసుకోకపోతే ఎలా అన్నారు. నాలుగు కోట్ల తెలంగాన ప్రజల హక్కుల గురించి సభలో చర్చ జరుగుతున్నప్పుడు 25 ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది.. పదేళ్లు సీఎం అని చెప్పుకునే ప్రతిపక్ష నేత ఎక్కడ దాక్కున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సభలో కనిపిస్తే ప్రధాని మోదీ ఏమనుకుంటారో అనే భయంతో కేసీఆర్ ఎక్కడో దాక్కున్నారంటే రేవంత్ ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష సభ్యులు వివాదాల జోలికి వెళ్లకుండా సబ్జెక్ట్‌పై మాట్లాడాలని సూచించారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత, కేసు నమోదు



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి తిరుమలగిరి మండలం కే ఆర్ కే తండా పరిధిలో బుధవారం ఉదయం అక్రమంగా ట్రాలి ఆటోలో తరలిస్తున్న 20 క్వింటాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ గౌడ్ తెలిపారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా పుట్టగూడెం గ్రామానికి చెందిన మాడోతు ఘన్య అనే వ్యక్తి పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తమకు సమాచారం అందడం తో తమ సిబ్బందితో వెళ్లి 20 క్వింటాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని చెప్పారు మండలంలో ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన తరలించినా చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు ,తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి కాజీపేట చౌరస్తాలో బి ఆర్ ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలను కాజీపేట చౌరస్తాలో చిత్రపటం ఏర్పాటు చేసి కేక్ కట్ చేసినారు అనంతరం ఫాతిమా నగర్ లోని హౌజ్ ఆఫ్ జాయ్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసినారు ఈ కార్యక్రమము బిఆర్ఎస్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి 47వ డివిజన్ 62వ డివిజన్ 63వ డివిజన్ కార్యకర్తలు హాజరైనారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 47 వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు హాజరై మాట్లాడుతూ మన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు గారి 48వ పుట్టినరోజు వేడుకలను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వాడవాడల ఘనంగా నిర్వహించుచున్నారని రానున్న రోజుల్లో మన నాయకుడు రాజకీయాలలో ఎంతో ఎత్తుకు ఎదుగుతారని ఇప్పటికే మన నాయకులు భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలలో ఎంతో మంచి పేరు ఉన్నదని ఇలాంటి నాయకుడు మన పార్టీకి తెలంగాణకు ఉండడం ఎంతో గౌరవం అని తెలియజేసినారు ఇంకా ఈ కార్యక్రమంలో ఎండి అఫ్జల్ 47వ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు 63వ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్ సుంచు అశోక్ ఎండి సోనీ ఎండి హుస్సేన్ ఎస్ డి సర్వర్ బరిగెల వినయ్ కొండ్ర శంకర్ ఎండి మహమూద్ తండమల్ల వేణు మర్యాలా కృష్ణ దొంగల వేణు ఎండి మతిన్ పప్పుల గోవర్ధన్ ఇమ్మడి రవి సిరిపాక కుమార్ కాలేశ్వరం శ్రీకాంత్ దువ్వ నరేష్ గబ్బెట కరుణ్ చందర్ శేఖర్ శృంగారపు బిక్షపతి కొత్త మల్లేశం సుంచు రఘురాం రాజ్ కుమార్ పర్లపల్లి రాజేష్ రాబర్ట్ శ్రీకాంత్ సంకు రేవంత్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు




నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలు బుధవారం చందానగర్లో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజా రంగారావు, శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ను కట్ చేసి భారీ ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల నాయకుడిగా, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే నాయకుడు కేటీఆర్ అని, ఆయన ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలంటూ బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నాయి. అనంతరం బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోమండ్ల శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం యాదవ్, మద్దెల మల్లారెడ్డి, రవిందర్ యాదవ్, బీఎస్ఎన్ కిరణ్, భాస్కర్రావు, వాలా హరీష్, రాగం జంగయ్య యాదవ్, నరేష్, తిరుమలేష్, అంజమ్మ, అనిల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్,బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరుతున్నారు: గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : బీజేపీ తోనే సమగ్ర అభివృద్ధి అని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి,గోపనపల్లి తాండ కు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు, సత్య, శ్రీకాంత్, రాజేష్, రామకృష్ణ, కుమార్, గిరి,సుమన్, మణికంఠ, శ్రీశైలం, వెంకటేష్ గచ్చిబౌలి డివిజన్ లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి కార్పొరేటర్ కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులకు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీ పార్టీలో చేరుతున్నారని అన్నారు..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది బీజేపీలో చేరుతున్నారని తెలిపారు.గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే చేసి చుపించిందని పేర్కొన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమం,అభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీని ఎదుర్కొనే సత్తా ఏ పార్టీకి లేదని అన్నారు. బీజేపీ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం తప్పక లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,శేఖర్,ప్రభాకర్, ప్రకాశ్ , మహేష్, రమేష్, రంగస్వామి,చిన్న, నర్సింగ్ రావు, శ్రీకాంత్, మధు, నరసింహా ,గోవర్ధన్, సింధు, విష్ణు,సురేష్,శంకర్, స్థానిక నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఈరోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు మాట్లాడుతూ భారతదేశ సంస్కృతిలలో సప్తమాతృకలైన అమ్మవార్లను పూజించడం భాగమని, అమ్మవారిని పూజించడం ద్వారా పీడపీడలు తొలగి ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిస్తారని ప్రజల నమ్మకం అన్నారు. పోచమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై తప్పక ఉంటాయన్నారు. గచ్చిబౌలి డివిజన్ వ్యాప్తంగా పురాతన ఆలయాలను జీర్ణోద్ధరణ చేయడంతోపాటు, నూతన ఆలయాల నిర్మాణాలకు తన సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోచమ్మ టెంపుల్ కమిటీ ప్రెసిడెంట్ జితేందర్,ట్రెజరర్ ప్రభాకర్,జనరల్ సెక్రెటరీ నరసింహులు,జాయింట్ సెక్రెటరీ రాములు,ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలరాజు,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు, శేఖర్,ప్రభాకర్,రమేష్,రంగస్వామి,విష్ణు,సురేష్,శంకర్,చిన్న, నర్సింగ్ రావు,శ్రీకాంత్,మధు,నరసింహా,గోవర్ధన్, బిక్షపతి,మహేష్, శ్రీశైలం,సింధు, వెంకటేష్,రాజు,సత్య, శ్రీకాంత్, రాజేష్,రామకృష్ణ,కుమార్, గిరి,సుమన్, మణికంఠ, స్థానిక నేతలు, దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పుట్ట రమేష్ గౌడ్ కు నివాళులర్పించిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ...

పుట్ట వినయ్ కుటుంబ సభ్యులకు పరామర్శ...



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : గుండెపోటు తో ఇటీవల మృతిచెందిన లింగంపల్లికి చెందిన పుట్ట రమేష్ గౌడ్ క టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు బుధవారం నివాళులర్పించారు. శేరిలింగంపల్లి కి చెందిన సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్ గౌడ్ తండ్రి పుట్ట రమేష్ గౌడ్ ఈ నెల 14వ తేదీన గుండెపోటు తో మృతిచెందిన విషయం తెలిసిందే. శోకసంద్రంలో ఉన్న వినయ్ కుమార్ కుటుంబ సభ్యులను బుధవారం అల్లం నారాయణ, ఆస్కాని మారుతి సాగర్ లు టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లతో కలిసి పరామర్శించారు. లింగంపల్లిలోని వినయ్ కుమార్ నివాసంలో రమేష్ గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ వినయ్ కుమార్ తండ్రి రమేష్ గౌడ్ ఆకస్మిక మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గుగులోతు మోహన్ కుటుంబాన్ని పరామర్శించిన నల్ల శ్రీరాములు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. దేవరుప్పుల మండలంలోని లక్ష్మణ్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుగులోతు మోహన్ నాయక్ గత వారం క్రితం మృతి చెందాడు. సోమవారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు తన నాయకులతో కార్యకర్తలతో కలిసి మృతి చెందిన మోహన్ వారి ఇంటి దగ్గర వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి. వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుందని ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన నల్ల శ్రీరాములు. ఈ కార్యక్రమంలోని, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుజన్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసారాపు ధర్మారెడ్డి. తోటకూరి పాండు కృష్ణ యాదవ్, పులిగిల్ల వెంకన్న, బోనగిరి యాకస్వామి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,పాల్గొన్నారు

# పసునూరి ఎల్లమ్మ కి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన పసునూరి సంపత్ వారి తల్లి పసునూరి ఎల్లమ్మ గత వారం క్రితం మరణించగా. సోమవారం పదవరోజు కావడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు తన నాయకులతో పసునూరి సంపత్ వారి ఇంటి దగ్గరికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోని, మండల బిసి సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, ధర్మారెడ్డి, పులిగిల్ల వెంకన్న, తోటకూరి పాండు కృష్ణ యాదవ్, ఓ దపల్లి రవి, బోనగిరి యక స్వామి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

# కేంద్ర బడ్జెట్ ని నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మ దగ్ధం.

- కేంద్ర మంత్రులు వెంటనే రాజీనామా చేయాలి.
- కొత్తపల్లి శివకుమార్ సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జులై 24: నిన్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణకు మొండి చేయి చూపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణపై చూపిన విద్వేషాన్ని నిరసిస్తూ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ నిన్న కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణకు న్యాయం జరుగుతుందని, తెలంగాణకు వాటా ప్రకారం కేంద్ర బడ్జెట్ కేటాయిస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకొని ఎదురుచూసిన తెలంగాణ ప్రజలకు నిరాశే మిగిలింది అని అన్నారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ బీహార్ కు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించి అప్పుల్లో ఉన్న తెలంగాణకు మొండి చేయి చూపారు.దీనిని బట్టి గత పది సంవత్సరాల నుంచి తెలంగాణపై మోడీకున్న విద్వేషం ఎలాంటిదో అర్థం చేసుకోవాలని తెలంగాణ ప్రజలను కోరారు.అన్ని రాష్ట్రాల లాగానే తెలంగాణ నుండి కేంద్రానికి పన్నుల రూపంలో అధిక మొత్తంలో జీఎస్టీ చెల్లిస్తున్నాం కానీ బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణకు ఎలాంటి నిధులు కేటాయించకుండా మోడీ తన పక్షపాత ధోరణి అవలంబించాడు. ప్రధాన మంత్రి సీటు కాపాడుకోవడానికి పెట్టిన బడ్జెట్ తప్ప ప్రజా సంక్షేమం కోసం పెట్టింది కాదు అని విమర్శించారు. దీనికి నిరసనగా తెలంగాణలో గెలిచిన బిజెపి ఎమ్మెల్యేలు,ఎంపీలు అదేవిధంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక,కోశాధికారి జయమ్మ, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, పిడమర్తి లింగన్న, ఐఎఫ్టియు ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ గోగుల వీరబాబు,పిడిఎస్యు జిల్లా నాయకులు విజయ్ రెడ్డి, గణేష్,పద్మ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై నీ మర్యాదపూర్వకంగా కలిసిన బి ఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఎస్సైగా సృజన్ కుమార్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా. మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సై కి శాలువాతో సత్కరించిన. బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు జాటోతు యాకన్న, కారు పోతుల వెంకటేష్, శుభాకాంక్షలు తెలియజేశారు,



# పెద్దమ్మ తల్లి ఆభరణాలు దొంగిలించిన గుర్తు తెలియని వ్యక్తులు



నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్ ప్రతినిధి)హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలో 23 -7 - 2024 రోజున పెద్దమ్మ తల్లి ఉత్సవ కమిటీ అధ్యక్షుడైన పిట్టల అశోక్ తన రోజువారిలో భాగంగా పెద్దమ్మ తల్లి గుడిని శుభ్రం చేసి పూజలు చేసిన అనంతరం రాత్రి 8:30 గంటలకు తాళం వేసి ఇంటికి వెళ్ళినాడు. మరుసటి రోజు ఉత్సవ కమిటీ సభ్యుడైన పిట్టల వెంకటేశ్వర్లు తేదీ 24 -7 -2024 రోజున పిట్టల అశోక్ వద్ద నుండి గుడికి సంబంధించిన తాళం చెవి తీసుకొని సుమారు ఉదయం 6 గంటలకు గుడి వద్దకు వెళ్లేసరికి గుడి ఇనుప గేటు కి వేసిన తాళం పగలగొట్టబడి ఉండగా, వెంటనే పిట్టల అశోక్ కి సమాచారం అందించగా వెంటనే పిట్టల అశోక్ గుడి వద్దకు వెళ్లి చూసేసరికి గుడిలోని అమ్మవారి మెడలో గల బంగారపు రెండు పుస్తెలు , బంగారపు ముక్కుపుడక, నాలుగు వెండి మట్టెలు వీటి విలువ మొత్తం 67,400/- ఆభరణాల ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినారు, అని దరఖాస్తు ఇవ్వగా గుడి ప్రాంగణానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించిన కాజీపేట ఏసీపి తిరుమల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ లు కేస్ విచారణ చేపట్టారు

# ప్రమాదకరంగా క్యాతంపల్లి శివారులో గల కాషగూడెం, రాయగూడం వెళ్లే రహదారి



నమస్తే హైదరాబాద్ ధర్మసాగర్ ప్రతినిధి హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామ శివారులో గల కాషగూడెం, రాయగూడం వెళ్లే దారి గత సంవత్సరం భారీ వర్షాల నేపథ్యంలో తెగిపోయిందని సంవత్సరకాలం నుండి ఇప్పటి వరకు కూడా రోడ్డు మరమ్మతులు చేపట్టకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల అలాగే వదిలేశారని , భారీ వర్షాలు పడి రోడ్డు మొత్తం తెగిపోక ముందే అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు వాపోతున్నారు నిత్యం స్కూల్ బస్సులు వెళ్లే రహదారి ప్రమాదం జరుగుతే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ప్రమాదం జరగక ముందే రోడ్డు మరమ్మతులు చేసి హెచ్చరిక బోర్డులు మరియు అక్కడ చిన్నపాటి బ్రిడ్జి కట్టాలని తక్షణమే అధికారులు మరమ్మతులు చేపట్టి రోడ్డు పనులు పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకొని రాష్ట్రానికి మరిన్ని సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూధన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, పింగళి జోగిరెడ్డి, మల్లం వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్,కిరణ్, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో ఉన్న గుర్తింపు...రెన్యువల్ ప్రాసెస్ లో ఉంది

## సుధా స్కూల్ అనుమతులపై జిల్లా డీఈవో వివరణ

పాలకుర్తి జూలై 24 (నమస్తే హైదరాబాద్) పాలకుర్తి సుధా స్కూల్ కి పర్మిషన్ లేదని వస్తున్న ఆరోపణలపై నమస్తే హైదరాబాద్ ప్రతినిధి జనగామ జిల్లా డీఈవో వివరణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ స్కూల్ కి 2023- 2024 సంవత్సరానికి పర్మిషన్ ఉందని, 2024 - 2025 సంవత్సరానికి పర్మిషన్ రెన్యువల్ కోసం దరఖాస్తు చేశారని అది ప్రాసెస్ లో ఉందని డీఈవో తెలిపారు. ఈ విషయమై ఎలాంటి సందేహాలు ఉన్నా జిల్లా డీఈవో,లేదా స్కూల్ యాజమాన్యాన్ని సంప్రదించాలని అధికారులు ఇటు పాఠశాల యాజమాన్యం కోరింది.

